# – లోలో –

శ్రీ ఏల్చూరి సుబ్రహ్మణ్యం

ఆకాశం చీకటి
నా చుట్టూ చీకటి
నాలో పెరిగిన చీకటి
విరిగినట్టు
ఏదో పగిలిన
గాజుల చప్పుడు!
'ఫటాక్'
పగిలిన గుండెలలో
పొంగిన
వై[illegible] నది పొంగులు
వెలుతురు!
కన్నులలో
గుచ్చుకొన్న
సూదులు!
దాపులేని
నువ్వు చూడలేని
చోటది!
నీ గుండెలు
దడదడ కొట్టుకొని
చోటది
నీ శారీరక వలయంలో
నెత్తుటిలో
మాంసంలో
నిను బంధించిన హిట్లర్
నిను బంధించిన స్టాలిన్
నిను బంధించిన గాంధీ
నిను బంధించిన రాముడు
నిను బంధించిన
గతకాలపు కథలన్నీ
వినాలోపించిన
గీతాలన్నీ...
చేరలేని చోటది!
పోలీసులేని దేశం
రక్తం ఇంకని
రక్తం చిందని
లోకం అది:
జైలు లేని
రాజు లేని
రాజ్యం అది!
అణుబాంబు
మరతుపాకి
పోలీసూ, జీప్ కార్
శవాల రవాణాకు
మంత్రులు,
జిన్నాలు నెహ్రూలు
సిపాయిలా రూపాయలు
కసాయి నవాబులు
రాబందు మతాలు
కాషాయ పతాకాలు
కనిపించని
నిద్రలేని
నిద్రరాని
నిద్రించని
మనిషెరిగిన
మనోజగత్తు!
వాయువులా
విహరించను
తుపాను రెక్కలతో
పయనించను
పగలు లేని
రాత్రి రాని
చేదు లేని
తీపు రాని
ఇది నీదని
అది నాదని
హద్దులేని
నేస్తం అది.
ఎండలలో ఎండనివీ
ఏ వానకు తడవనివీ
చల్లారని గర్భాగ్నులు
శతసహస్ర నేత్రాలు!
వెలుతురు
విద్యుత్తు!
ఇవతల ఈలోకం
ఇవతల ఈ విరిగిపడ్డ
చీకటి!
చీకటింటిలో చీట్లపేక
"అర్గం" ఆడిస్తున్నది!
అదృష్టం పాలిస్తున్నది
వర్గాలను సృష్టిస్తున్నది
యుద్ధానికి రమ్మంటున్నది
గుండెలపై
కత్తి నూరుకుంటున్నది.
అవతల వెలుతురు
అవిగో స్వర్గం
నిను బంధించిన
నను బాధించిన
కోర్కెలు, త్రాచులు
తేదులు
శాంతికి ప్రాకులాడు
కోరులు,
తొక్కని బాటలివే
కొత్తకొత్త బాటలివే
ఎవరూ పాడని
పాడలేని పాటలివే!
ఇది నిత్యం
ఇది సత్యం
ఇది ఆకలి
ఇది స్వర్గం
మొదలు లేని
చివరలేని
గ్రంథం ఇది—
ఖిలము కాని
కావ్యం ఇది!
కోట్ల కోట్ల చేతులు
ఇవి—అన్నపూర్ణ వెలుతురు!
ఈ స్వర్గం—
ఇది నీలో
నాలో ఉదయించే భానుడు
మూతబడ్డ
కన్నులలో పొంగిన
క్షీరాంబుధి!
ఇది కాలే రావణ కాష్ఠం
ఇది పెరిగే అశోకవృక్షం
ఇది తరగని వెలుతురు
ఇది విరిగిన చీకటి!!

# ప్రశంస

విద్వాన్ శ్రీ చిట్టా-రామకృష్ణరావు,
బి. ఎ., బి. ఇడి

ఉ॥ శ్రీయుత కంపమూరి బుధ
శేఖర! సార్థక దివ్యనామ! దీ
ర్ఘాయువుగల్గ నీకృతి శ
తాధిక రాజిత దివ్యవాణికిన్,
నీయుపకార సంకలన
నీకరుణామయ ధర్మరాజికిన్,
బాయక మే మొసంగు శత
వాక్కపూజలనంది బ్రోవుమా!

సీ॥ విదళించితివికదా పెనుగాలిచే త్రిలి
కలఁగెను మేలి పూలవెతలు
ఆదరించితివికదా అఖిలాంధ్ర సాహితీ
కేళేని సస్యసౌగంధయంబు
వెలయించితివికదా పలు నూత్నసరములు
సాధుసంఘములు హర్షమునఁ జెలఁగ
సమకూర్చితివికదా సాంఘికాభ్యుదయంబు
బహువిధ వాఙ్మయ పటిమ చేత

గీ॥ భళిర! నీకార్యశూరత, భవ్యసరస
దివ్యరచనాధురీణతఁ దెలుపఁదరమె?
కొనుము సకలాంధ్రజనముల వినతులిపుడు,
కొనుము మాపూజలివిగో సద్వినతచరిత

# దేశోద్ధారకా!

శ్రీ అల్లంరాజు లక్ష్మీపతి

సీ॥ బొంబాయి పురములో బూన్కిలోఁబనిఁజేసి
యపరిమితార్థంబు లందినావు
తలనొప్పిఁ దొలఁగించుతెలయైన నమృతాంజ
నముఁగాంచి ప్రఖ్యాతి నమరినావు
దినవారమాస పత్రికలాది నెలకొల్పి
జనుల సేవకులుగా నిల్పినావు
గ్రంథమాలను నిల్పి కడుఁ గబ్బములఁగూర్చి
తెలుఁగుభాషకు వన్నె దెచ్చినావు

గీ॥ కృషికులనిమ్నము, గ్రంథులంతిఁ గెరలినావు
దేశసేవను జేసి వరలినావు
నాయక! కః! దేశోద్ధారకా! యశస్విత
విశ్వదాత! నాగేశ్వర! విమలమూర్తి!

---

చెన్నపురి ప్రధాన న్యాయమూర్తి

**గౌ॥ పి. వి. రాజమన్నారుగారు**

ఇంతవరకు చెన్నపురి హైకోర్టు ఆక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి గనున్న గౌ॥ పాకాల వెంకట రాజమన్నారు గారిని గవర్నరు జనరలుగారు పర్మనెంటు ప్రధాన న్యాయమూర్తిగా నియమించిరి—